
కూకట్‌పల్లిలో శ్రీ సీతారాములవారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు దంపతులు


సీతారాముల కల్యాణంలో పాల్గొన్న వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు దంపతులు


మూసాపేట వేంకటేశ్వరాలయంలో సీతారాముల కల్యాణంలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్


భరత్‌నగర్ హరిహర క్షేత్రంలో కల్యాణవేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్


ఓల్డుబోయినపల్లి డివిజన్ టీచర్స్ కాలనీలో వేడుకల్లో కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్

# కల్యాణం.. కమనీయం

- వైభవంగా సీతారాముల కల్యాణ వేడుకలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, బాలానగర్/ఫతేనగర్/ ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని దేవాలయాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. దశరథరాముని కల్యాణాన్ని కనులారా చూసేందుకు తెల్లవారుజామునుండే వేలాది మంది భక్తులు ఆలయాలకు చేరుకోవడంతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసి పోయాయి. రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. జై శ్రీరామ్.. నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగిపోయాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకొని, సీతారాముల కల్యాణాన్ని కనులారా వీక్షించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


కూకట్‌పల్లి వివేకానందనగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..


బోయినపల్లిలో కల్యాణ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, కాంగ్రెస్ ప్రొటోకాల్ కమిటీ కార్యదర్శి సూరజ్ తివారీతో కాంగ్రెస్ నాయకులు


కేపీహెచ్‌బీలో సీతారాముల కల్యాణ వేడుకల్లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు దంపతులు


మంగళసూత్రం చూపిస్తున్న పండితుడు


బాలానగర్ సాయినగర్‌లో కల్యాణ వేడుకలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి


రాజు కాలనీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారికి పట్టువస్త్రాలు అందజేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ గన్ను తిరుపతయ్యగుప్త


బాలాజీనగర్‌లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం


కల్యాణ వేడుకలో దళిత ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కవిత


కూకట్‌పల్లి రామాలయంలో కల్యాణ వేడుకలో పూజలు చేస్తున్న భక్తులు


ఫతేనగర్‌లో సీతారాముల కల్యాణ వేడుకలో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



పానకం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

## చలివేంద్రం ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): చేతనైనంత మేరకు ఇతరులకు సహాయ పడాలన్న ఆలోచన గొప్పదని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రమ్యగ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో శ్రీరామ నవమి సందర్భంగా తొలిరోజు పానకం పంపిణీ చేశారు. కార్మికులు అయినప్పటికీ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారని, సంఘం నాయకులను కార్పొరేటర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాంబశివరావు, శ్రీకాంత్, యోగానందం, సలీం, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, నరసింహా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 55, క్యారెట్ 19, గోబి పువ్వు 18, దొండకాయ 23, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 15, క్యాప్సికం 35, ఆలుగడ్డ 24, కీర 16, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 75, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 37 పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

# దర్గా దర్శనానికి వచ్చి చెరువులో గల్లంతు


కౌకూర్ చెరువులో గాలిస్తున్న డీఆర్‌ఎఫ్ బృందాలు

బిట్స్‌పిలానీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కౌకూర్ దర్గాకు దర్శనానికి కుటుంబ సమేతంగా వచ్చిన ఓ వ్యక్తి స్నానానికి చెరువులోకి దిగి గల్లంతు అయిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జవహర్‌నగర్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ గౌస్(35) భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి కౌకూర్ దర్గా దర్శనానికి వచ్చారు. శనివారం స్నానం చేయాలని చెరువులోకి దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు గౌస్ కోసం వెతకగా కనిపించలేదు. వెంటనే జవహర్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభించలేదు. 24 గంటలు గడుస్తున్నా మహ్మద్ గౌస్ కనిపించలేదని పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు జీహెచ్‌ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతోపాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి జరుగుతుంది. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధిదీపాలు ఇతరత్రా సమస్యలను జడ్సీ, డీసీలకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రాందేవ్‌రావు ఆస్పత్రిలో తల్లీ, పిల్లల ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సీఈవో డా.యోబు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 3 వరకు గైనకాలజీ, పీడియాట్రిక్, మామోగ్రఫీ, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, జీఆర్‌బీఎస్, పాప్‌స్మియర్ పరీక్షలు ఉచితంగా చేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీజేపీ ఆవిర్భావ వేడుకలు


ధనలక్ష్మీ సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాధవరం కాంతారావు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ధనలక్ష్మీ సెంటర్‌లో భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవరం కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. పార్టీ అభివృద్ధిలో కార్యకర్తల కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్‌రెడ్డి, భగవంత్‌రెడ్డి, రాము, వేణు, శేఖర్, సూరిబాబు, ప్రేమ్‌కుమార్, వెంకట రమణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్‌గాంధీనగర్‌లో..

అల్లాపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ మేడ్చల్ జిల్లా(అర్బన్) అధికార ప్రతినిధి అమ్రేశ్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నేతృత్వంలో భారత్ నవయువశక్తిగా ఆవిర్భవిస్తోందని, భారత్ కీర్తి ప్రపంచ నలుదిశలా వ్యాప్తి చెందుతోందని పేర్కొన్నారు. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో రాష్ట్రపతి ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు చట్టం రూపం దాల్చటం హర్షణీయమని, దీనివల్ల పేద ముస్లింలు ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ బీజేవైఎం మాజీ అధ్యక్షుడు నవీన్ కుమార్, శర్మ, దేవేందర్ పాల్గొన్నారు.

# పేదల ఇళ్లపై పెద్దల కళ్లు..!

- ప్రభుత్వం కట్టించిన ఇళ్లు రాబందుల పాలు
- లబ్ధిదారులకు అందకుండా అమ్ముకుంటున్న దళారులు
- ఆల్విన్‌కాలనీ జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎంలో కొందరు నాయకుల నిర్వాకం


ఎల్లమ్మబండలోని జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం గృహసముదాయం

హైదర్‌నగర్, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): పేదల ఇళ్లపై పెద్దల కళ్లుపడ్డాయి. ప్రభుత్వం కట్టించిన ఇళ్లను అసలైన లబ్ధిదారులకు దక్కనివ్వకుండా కొందరు ప్రజాప్రతినిధులు కాజేస్తున్నారు. లబ్ధిదారుల నుంచి కొందరు చోటా మోటా నాయకులు వారి పట్టాలు లాక్కొని ఇతరులకు అమ్ముకుంటున్నారు. కొందరు దళారులుగా మారి లక్షలు దండుకుంటున్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని జేఎన్‌ఎన్‌యూ ఆర్‌ఎం గృహసముదాయంలో అక్రమాలపై జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో పలు కేసులు సైతం నమోదయ్యాయి.

### అక్రమార్కులకు కేరాఫ్‌గా జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం

జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం గృహ సముదాయాలపై కొందరి కన్నుపడింది. ఆ గృహాల్లో నివాసం ఉంటున్న వారిని మభ్యపెట్టి కొద్దిమొత్తంలో డబ్బులు ఇచ్చి లబ్ధిదారులనుంచి పట్టాలు లాగేసుకుంటున్నారు. తర్వాత వాటిని లక్షల్లో అమ్ముకుని జేబులు నింపుకుంటున్నారు. ప్రస్తుతం మొత్తం గృహ సముదాయాల్లో 50శాతం మంది లబ్ధిదారులు కూడా లేరు. పార్టీల నాయకులు ఎవరికి తెలిసిన మేరకు వారు ఇళ్ల జాబితాను దగ్గరపెట్టుకుని ఖాళీగా ఉన్న ప్లాట్లను అమ్ముకుంటున్నారు. దీనికితోడు గృహాలు కొనుగోలు చేసుకున్న వారు ఇష్టారాజ్యంగా షటర్లు, షెడ్లు ఏర్పాటు చేయడంతో పాటు అదనంగా గదులు, స్లాబ్‌ల నిర్మాణం చేపడుతున్నారు. దీనిపై హౌసింగ్ అధికారులు పలువురు మార్లు జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ గృహసముదాయాల్లో జరుగుతున్న అవకతవకలపై జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్లలో 100కు పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రాంతంలోఉన్న జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం ఇళ్ల అవకతవకలపై అధికార, ప్రతిపక్ష పార్టీలు మీరు దొంగలంటే మీరు దొంగలంటూ ఒకరినొకరు విమర్శించుకుంటున్నారు.

- అప్పటి మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ పరిధిలో ఉన్న నిరుపేదలకు నాంపల్లి, లక్డీకాపూల్, సనత్‌నగర్ పరిసర ప్రాంతాల్లో రైల్వేస్టేషన్లు, రోడ్డుపక్కన నివాసం ఉంటున్న వారికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ఇళ్లను కట్టించి ఇవ్వాలని ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో ప్రస్తుత మేడ్చల్ జిల్లా పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ రెవెన్యూ గ్రామం ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్‌లో రెండు ఫేజ్‌ల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. 207 బ్లాకులుగా ఒక్కో బ్లాక్‌లో జీ+3 చొప్పున ప్లాట్స్‌ను నిర్మించారు. మొత్తం 3,212 కుటుంబాలు నివాసం ఉండేలా ఇళ్లను నిర్మించి సుమారు పదమూడేళ్లు అవుతోంది. అక్కడ కనీస మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో ఆ ఇళ్లలో ఉండేందుకు లబ్ధిదారులు ఇష్టపడటం లేదు.

### లబ్ధిదారుల ఇళ్లను అమ్ముకుంటున్నారు



2011లో ప్రభుత్వం లబ్ధిదారులకు 3,212 ప్లాట్లు మంజూరు చేయగా ఇప్పుడు అందులో సగం మంది లబ్ధిదారులు కూడా ఇక్కడ లేరు. దీనిని అదనుగా చేసుకొని కొంతమంది స్థానిక నాయకులు నకిలీ పత్రాలు సృష్టించి ఆ ఇళ్లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందా ఇంకా కొనసాగుతూనే ఉంది. వీరికి స్థానిక పోలీసులు కూడా సహకరిస్తున్నారు. వీటిలో కొంతమంది అక్రమ నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. ఈ విషయంపై జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూడా చొరవతీసుకోవడం లేదు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి.

- కుమార్‌యాదవ్, బీజేపీ నాయకుడు

# కళాశాల ఎంపికలో జాగ్రత్త

- కార్పొరేట్ కళాశాలల ఉచ్చులో విద్యార్థులు పడొద్దు



బాలానగర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): పది పరీక్షలు పూర్తి కాకముందే ప్రైవేటు కళాశాలలు ఇంటర్మీడియట్ ప్రవేశాల ప్రక్రియను మొదలు పెట్టాయి. సీట్లు నింపుకునేందుకు యాజమాన్యాలు రకరకాల ప్రయత్నాలు ప్రారంభించాయి. విద్యార్థులను, తల్లి తండ్రులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. కార్పొరేట్ కళాశాలలు గుప్పిస్తున్న ప్రకటనలు, రాయితీలు, ఉచితాలతో తల్లి తండ్రులతో పాటు విద్యార్థులు సైతం గందర గోళానికి లోనవుతున్నారు. ఏ కళాశాలలో చేరాలి? ఎలా ఎంపిక చేసుకోవాలి? నిపుణులైన అధ్యాపకులు, ప్రయోగ శాలలు ఇతర మౌలిక సదుపాయాలున్న వాటిని ఎలా ఎంచుకోవాలన్న సందేహాలు తల్లి తండ్రులను తొలచి వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులు వారి తల్లి తండ్రులు అప్రమత్తంగా ఉండటంతో పాటు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై ప్రత్యేక కథనం...

### ఇవి పరిశీలించండి..

కళాశాలలో చేరేటప్పుడు ప్రప్రథమంగా మనం గుర్తించాల్సిన అంశం కళాశాలకు ఎటువంటి గుర్తింపు ఉంది, ప్రారంభించి ఎన్నాళ్లు అవుతుంది. ఏఏ కోర్సులు ఉన్నాయి. పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. నిపుణులైన అధ్యాపకులు ఉన్నారా, లేదా చెక్ చేసుకోవాలి.

చాలా ప్రైవేటు కళాశాలల్లో సీనియర్ ఫ్యాకల్టీలతో పాఠ్యాంశాలు బోధించడం లేదనే విమర్శలున్నాయి. ప్రతీ విభాగానికి పీహెచ్‌డీ లేదా పీజీ చేసిన అధ్యాపకులు ఉండాలి. వారి బోధనా పద్ధతులు, సబ్జెక్టుల్లో ఎంత మందికి ఎన్ని మార్కులు వచ్చాయనేది గమనించాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ కళాశాలలో పూర్తిస్థాయి ప్రయోగ శాలలు ఉండాలి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన ప్రయోగ శాలలు ఉన్నాయా లేదా అనేది పక్కాగా తెలుసుకోవాలి.

విద్యార్థులకు పుస్తకాలే నేస్తాలు. అందుకే కళాశాలలో గ్రంథాలయాలు ఉన్నాయా, లేదా చూసుకోవాలి. వారి సబ్జెక్టు రిలేటెడ్ పుస్తకాలు ఉండేలా కళాశాలలు ఏర్పాటు చేస్తున్నాయా లేదా చూడాలి. ప్రతీ పది మందికి ఒక పుస్తకం చొప్పున ఉండాలి. ఈ రోజుల్లో కంప్యూటర్ శిక్షణ తప్పని సరిగా మారింది. అందుకే కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఉందాలేదా తెలుసుకోవాలి.

### హాస్టల్‌లో భోజనం బాగుంటుందా

కొన్ని కార్పొరేటర్ కళాశాలలు యాజమాన్యం ప్రవేశాలకు మందు చెప్పిన మాటలు ప్రవేశం పొందాక ఉండవు. మంచి భోజన వసతి పడక గదులు ఉన్నాయని చెప్పి నమ్మిస్తాయి. అడ్మిషన్ తీసుకున్న తరువాత ఒక గదిలో సామర్థ్యానికి మించి విద్యార్థులను పడుకోబెడతారు. భోజన విషయానికి వస్తే చాలా మంది ఇబ్బంది పడుతున్న సందర్భాలు అనేకం. నాసిరకం భోజనం పెడుతున్నారని, భోజనంలో బొద్దింకలు వస్తున్నాయని కార్పొరేట్ కళాశాలల ఎదుటే విద్యార్థులు ఆందోళనకు దిగిన సంఘటనలు తరచూ చూస్తూనే ఉన్నాం.

### క్షుణ్ణంగా తెలుసుకున్నాకే అడ్మిషన్ కోసం మాట్లాడాలి



అడ్మిషన్ తీసుకోవడాకి ముందు ఆ కళాశాలలో రిజల్టు ఎలా ఉందో ముందు కనుక్కోవాలి. గ్రూపుల వారీగా సీనియర్ లెక్చరర్లు ఉన్నారా లేదా.. సమాచారం సేకరించాలి. ఫుడ్ ఎలా ఉంది హాస్టల్, కాలేజీ వాతావరణం ఎలా ఉంది. విద్యార్థులెవరైనా మత్తు పదార్థాలకు బానిసలై పట్టుపడిన ఘటనలు ఏమైనా ఉన్నాయా తెలుసుకోవాలి.

- రేఖ తివారీ, ప్రిన్సిపాల్, సీఎంఆర్ స్కూల్, మేడ్చల్

### కార్పొరేట్ కళాశాలల ఉచ్చులో చిక్కుకోవద్దు



కార్పొరేట్ విద్యాసంస్థలు తల్లి తండ్రులకు లేనిపోని భ్రమలు కల్పిస్తున్నాయి. పదవ తరగతి చదివిన పాఠశాలల నుంచి విద్యార్థుల తల్లి తండ్రుల ఫోన్ నెంబర్లు సంపాదించి తమ కాలేజీ ప్రతినిధులను తల్లి తండ్రుల ఇండ్లకు పంపి ఇంటర్మీడియట్‌లో ప్రవేశం కోసం మభ్య పెడుతున్నాయి. అరచేతిలో స్వర్గం చూపిస్తూ కాలేజీలో చేరేలా ఒత్తిడి తెస్తున్నారు. వీరి మాటలు నమ్మి ఫీజు చెల్లించి కాలేజీలో చేరిన తర్వాత అసలు విషయం బయట పడుతుంది.

- రాంచందర్‌రావు, సింగరేణీ రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఓల్డుబోయినపల్లి

# రమణీయం.. రాములోరి కల్యాణం

**భక్తులతో కిట కిటలాడిన దేవాలయాలు ● వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ**

హైదర్‌నగర్, చందానగర్, గచ్చిబౌలి, ఖేల్‌కాలనీ, మియాపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని దేవాలయాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. దశరథరాముని కల్యాణాన్ని కనులారా చూసేందుకు తెల్లవారు జామునుండే వేలాది మంది భక్తులు దేవాలయాలకు చేరుకోవడంతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసి పోయాయి. రామాలయాలు, అంజనేయస్వామి ఆలయాలు భక్తులతో నిండి పోయాయి. జై శ్రీరామ్..నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగి పోయాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకొని, సీతారాముల కల్యాణాన్ని కనులారా వీక్షించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





దశావతార మండపంలో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



హైదర్‌నగర్ సెవెన్‌హిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్



వివేకానందనగర్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



చందానగర్ డివిజన్ హుడాకాలనీలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డి



హెచ్‌ఎంటీహిల్స్ రామాలయంలో క్యూలో భక్తులు



చందానగర్ డివిజన్ భవానీ పురంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారెడ్డి



గచ్చిబౌలిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



మియాపూర్‌లో స్వామి కల్యాణంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్



నల్లగండ్ల హుడా ట్రేడ్ సెంటర్‌లో శ్రీరాముని కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ దంపతులు



ఖేల్‌కాలనీడివిజన్‌లో సీతారామ కల్యాణం జరిపిస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి





అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

## సమాజ నిర్మాణం కోసం కలిసి రావాలి

**మాజీ మంత్రి, శాసనసభ్యులు హరీశ్‌రావు**

గచ్చిబౌలి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): నీతి, నిజాయతీ, విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతలు ముందుకు రావాలని మాజీ మంత్రి, శాసన సభ్యులు హరీశ్‌రావు అన్నారు. శనివారం రాత్రి గచ్చిబౌలిలో ఫెడరల్ రీసెర్చ్ మరియు రికగ్నేషన్ (ఎఫ్‌ఆర్‌ఆర్‌సీ) ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ రంగాల్లో విశిష్టసేవలందించిన వారికి ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవార్డులు సమాజంలో గుర్తింపుతోపాటు మరింత ఉత్సాహం బాధ్యతలను పెంచుతాయన్నారు. కేవలం డబ్బుసంపాదనే ధ్యేయంగా కాకుండా సమాజం కోసం విలువలకోసం పనిచేసేవారు మరింత ఉన్నత స్థితికి ఎదుగుతారని వివరించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు, నిర్వాహకులు రాష్ట్రంలోని వివిధ రంగాల్లో సేవలందించిన సుమారు 50 మంది అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.



ఆల్విన్‌కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న రవికుమార్‌యాదవ్, నాయకులు

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

హైదర్‌నగర్, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఆల్విన్‌కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ శేరిలింగంపల్లినియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన దేశ రాజకీయాల్లో ఒక మైలురాయిని, బీజేపీ పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడి దేశంలోనే అత్యంత శక్తివంతమైన పార్టీగా రూపాంతరం చెందిందన్నారు. దేశప్రజలందరికి సమాన అవకాశాలు, పేదరికం నిర్మూలించడం, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం బీజేపీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీంద్రరావు, రామరాజు, కేశవులు, నర్సింగ్‌యాదవ్, నరసింహాచారి, కుమార్‌యాదవ్, వెంకటస్వామిరెడ్డి, రమేష్, కమలాకర్‌రెడ్డి, బాలుయాదవ్, వంశీరెడ్డి, అంజనేయులుయాదవ్, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న జనసేన నాయకులు

## చెట్లతోనే మానవ మనుగడ : మాధవరెడ్డి

చందానగర్, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటి వాటిని పోషించే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలని శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇన్‌చార్జి మాధవరెడ్డి అన్నారు. గెజిటెడ్ కాలనీలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానవ మనుగడ చెట్లతో ముడిపడి ఉందన్నారు.

## దర్గా దర్శనానికి వచ్చి చెరువులో గల్లంతు

బిట్స్‌పిలానీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కౌకూర్ దర్గాకు దర్శనానికి కుటుంబ సమేతంగా వచ్చిన ఓ వ్యక్తి స్నానానికి చెరువులోకి దిగి గల్లంతు అయిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జవహర్‌నగర్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...

ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ గౌస్(35) భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి కౌకూర్ దర్గా దర్శనానికి వచ్చారు. శనివారం స్నానం చేయాలని చెరువులోకి దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు గౌస్ కోసం వెతకగా కనిపించలేదు. వెంటనే జవహర్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు.





కౌకూర్ చెరువులో గాలిస్తున్న డీఆర్‌ఎఫ్ బృందాలు

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభించలేదు. 24 గంటలు గడుస్తున్నా మహ్మద్ గౌస్ కనిపించలేదని పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సన్న బియ్యం సరఫరాలో అంతరాయం.. డీలర్ల పరేషాన్

గచ్చిబౌలి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీలో తీవ్ర గందర గోళం నెలకొంది. అందుకు కారణం పూర్తిస్థాయిలో డీలర్లకు సన్నబియ్యం సరఫరా కాకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఏప్రిల్ 1 వ తేదీనుంచి పౌరసరఫరాల శాఖ లబ్ధిదారులందరికి సన్నబియ్యం సరఫరా చేయడం జరుగుతుందని ప్రకటించింది. అందుకు కారణం సంబంధిత శాఖ పూర్తిస్థాయిలో బియ్యం సరఫరా చేయకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని డీలర్లు వాపోతున్నారు.

తాము ప్రజల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు. ఇంకా బియ్యం రాలేదని డీలర్లు చెప్పినా రేషన్ లబ్ధిదారులు డీలర్లను నిలదీస్తున్నారు. 6వ తేదీ వచ్చింది. బియ్యం ఎప్పుడు ఇస్తారని అంటున్నారు. అంతటా ఇస్తున్నారు.. ఇక్కడ ఎందుకు ఇవ్వరని వారు నానా హంగామా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో సన్నబియ్యం సరఫరా చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

## నైట్ సర్వీసులపై గ్రేటర్ ఆర్టీసీ ఫోకస్!

**రాత్రి సర్వీసులు పెంచే దిశగా ప్రణాళికలు**

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో నైట్ సర్వీసుల సంఖ్య పెంచేదిశగా గ్రేటర్ ఆర్టీసీ దృష్టిసారించింది. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో రాత్రిపూట రద్దీకి తగినట్లు బస్సుల ట్రిప్పులు నడిపేలా 25 డిపోల వారీగా ప్రయాణికుల లెక్కలు తీస్తుంది. రాత్రి 9 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు శివారు ప్రాంతాల్లో బస్సుల ట్రిప్పుల సంఖ్య పెంచే అవకాశాలు పరిశీలిస్తునట్లు ఆర్టీసీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లు, ఉప్పల్ క్రాస్‌రోడ్, పటాన్‌చెరు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు ఆర్టీసీ సేవలు అందుబాటులో ఉన్నాయని అయినా రద్దీకి అనుగుణంగా వీకెండ్‌లో సర్వీసుల సంఖ్య పెంచుతున్నామన్నారు. రాత్రి సర్వీసులపై ప్రయాణికుల నుంచి డిపోల అధికారులు అభిప్రాయాలు సేకరిస్తున్నారని చెప్పారు.

## నేడు శేరిలింగంపల్లి కార్యాలయంలో ప్రజావాణి

గచ్చిబౌలి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఉప కమిషనర్ ప్రణీత ఓ ప్రకటనలో తెలిపారు. సర్కిల్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో సర్కిల్ అన్నిశాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపుచ్చారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్

## చలివేంద్రం ప్రారంభం

చందానగర్, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయని హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొండా విజయ్‌కుమార్ అన్నారు. చందానగర్ జాతీయ రహదారి వద్ద ఆదివారం చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండుటెండల్లో ప్రజలు దాహార్తితో ఇబ్బందులు పడే వారికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అందుకోసం తమ సంస్థ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాల నుంచి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, జూన్ వరకు వీటిని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మెట్రోకు అదనపు కోచ్‌లు ఏర్పాటు చేయాలి

**డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి జావిద్**

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మెట్రో రైళ్లలో అదనపు కోచ్‌లు ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి జావిద్ ఎల్‌అండ్‌టీ అధికారులను కోరారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు బోగీలను జతచేసి రైళ్లను నడిపిస్తామని రెండేళ్లుగా చెబుతున్నా అధికారులు ఇప్పటివరకు వాటిని అందుబాటులోకి తీసుకురాలేకపోతున్నారని చెప్పారు. నగరంలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో చాలామంది మెట్రోను ఆశ్రయిస్తున్నారని, కోచ్‌ల సంఖ్య పెంచితే ప్రయాణం సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఎల్‌అండ్‌టీ సంస్థ, ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక చొరవ చూపి ప్యాసింజర్లను ఆదుకోవాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## చకచకా ఫ్లై ఓవర్ పనులు

- ప్రారంభానికి తుది మెరుగులు దిద్దుకుంటున్న బీహెచ్‌ఈఎల్ బ్రిడ్జి
- తీరనున్న ట్రాఫిక్ సమస్య



చందానగర్‌లో నిర్మాణం పూర్తయిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి



పెయింటింగ్ పూర్తయిన వాల్స్

చందానగర్, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి (65) చందానగర్‌లోని బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభానికి తుది మెరుగులు దిద్దుకుంటోంది. నిత్యం ఈ రహదారిపై వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. భెల్ చౌరస్తా వద్ద తరచుగా పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ జాం అయ్యేది. ఈ సమస్యను నివారించేందుకు జాతీయ రహదారుల సంస్థ భెల్ చౌరస్తా వద్ద ఫ్లై ఓవర్ నిర్మిస్తేనే సమస్యకు చెక్ పెట్టవచ్చని గత ఏడాది ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రారంభంలో నిధానంగా కొనసాగిన పనులు ప్రస్తుతం చురుకుగా కొనసాగుతున్నాయి. అయితే ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తయితే సంగారెడ్డి నుంచి వచ్చే వాహనాలు, హైదరాబాద్ నుంచి సంగారెడ్డి వైపు వెళ్లే వాహనాలతో ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గుతుంది. ప్రస్తుతం ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు తదిదశకు చేరుకున్నాయి. ఫ్లై ఓవర్ పైన విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. ఫ్లై ఓవర్‌కు ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు కూడా 80 శాతం పూర్తయ్యాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జికి కూడా తెల్ల పెయింట్ వేయడం పూర్తయ్యింది. మరో రెండు వారాలలోపు నిర్మాణ పనులు పూర్తికానున్నాయని అధికారులు చెబుతున్నారు. ఏదిఏమైనా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు తుద్ది మెరుగులు దిద్దుకుంటున్నాయి. ఇప్పటికే అధికారులు ఫ్లై ఓవర్ పైనుంచి ట్రయల్ రన్ కూడా నిర్వహిస్తున్నారు.

**పనులు తుది దశకు చేరుకున్నాయి**

భెల్ చౌరస్తా వద్ద కొనసాగుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభం అయినప్పటి నుంచి చురుకుగానే కొనసాగుతున్నాయి. వర్షాకాలంలో కొంత ఆటంకం ఏర్పడింది. అనంతరం పనుల్లో వేగం పుంజుకుంది. మరో 15 రోజుల్లో బ్రిడ్జి ప్రారంభం అవుతుంది.

\- రామకృష్ణ : డీఈ, జాతీయ రహదారులు


బౌరంపేటలో భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి దేవాలయంలో కల్యాణంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు


నిజాంపేట్ 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో జరిగిన కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ కొలన్ నీలారెడ్డి గోపాల్‌రెడ్డి దంపతులు


నిజాంపేట్‌లో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, లీడర్ నర్సింహారెడ్డి, మేకల వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు

# ఘనంగా రాములోరి కల్యాణం

**జోన్‌బృందం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి):** శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దేవాలయాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. జై శ్రీరామ్ అనే నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీరాముల కల్యాణ మహోత్సవ ఘట్టం నభూతో నా భవిష్యత్ అనేవిధంగా జరిగింది. స్వామి వారిని దర్శించుకొని, సీతారాముల కల్యాణాన్ని కనులారా వీక్షించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


జయరామ్‌నగర్ వీరాంజనేయ స్వామి, కొట్టలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన నవమి పూజల్లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి, ఆలయ చైర్మన్ ఎం ప్రభాకర్‌గౌడ్, మహిళా మండలి సభ్యులు


భక్తులకు దర్శనం ఇస్తున్న స్వామి

## నిజాంపేటలో శ్రీరామనవమి వేడుకలు

**నిజాంపేట్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో మాజీ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ కొలన్ రాజమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరుగగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లీడర్ నర్సింహారెడ్డి, మేకల వెంకటేష్, ప్రమీల సాయిలు యాదవ్, వడ్ల నగేష్‌చారి, తలారి వీరేష్, కొలన్ చంద్రశేఖర్ రెడ్డి, టేకుల సుధాకర్‌రెడ్డి, బైండ నగేష్, నాగరాజు యాదవ్, లక్మారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రుక్మారెడ్డి, సురెందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, తలారి సాయి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


బాచుపల్లిలోని వెంకటశివరామాలయంలో కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్త, మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజు, కమిటీ సభ్యులు


స్వామివారి కల్యాణంలో పాల్గొన్న మహిళలు


బాపూనగర్‌లో అన్నదాన కార్యక్రమానికి హాజరైన ప్రజలు


హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో కల్యాణ మహోత్సవంలో భక్తులకు తాళిని చూపిస్తున్న పండితులు


ప్రగతినగర్‌లో పట్టాభిరామాంజస్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో కొలన్ హన్మంత్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చల్లా సుధీర్‌రెడ్డి


గాజులరామారం బాలయ్యబస్తీలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న బస్తీవాసులు


దుండిగల్ గ్రామంలో సీతారాముల కల్యాణాన్ని తిలకిస్తున్న మాజీ ఎంపీపీ చిన్నంగి వెంకటేశం, గ్రామ పెద్దలు


బౌరంపేటలో భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న భరతసింహారెడ్డి తదితరులు

## చలివేంద్రం ప్రారంభం

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) :** వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మణి నాగమణి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. యువనేస్తం ఫౌండేషన్ చైర్మన్ కేపీ విశాల్‌గౌడ్, బీజేపీ నాయకులు చెరుకుపల్లి భరతసింహారెడ్డిలు ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. తాగునీటితో పాటు మజ్జిగ, రాగి జావను అందుబాటులో పెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తవ్వారు.. వదిలేశారు

**నిజాంపేట్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి):** పైపులైన్ల కోసం రోడ్లు తవ్వి వదిలేశారని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌కు, వాటవర్క్స్ జీఎం సుబ్బారాయుడుకు ఆయన ఈ విషయాన్ని తెలిపారు. నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లోని ఇన్‌కాయస్ సెంటర్ వద్ద నాలుగు నెలల క్రితం హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్‌బీ అధికారులు పైప్‌లైన్ల మరమ్మతుల కోసం రోడ్డులను తవ్వి వదిలి వేశారన్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే మరమ్మతులు తెలియచేశారు.

## మహిళ అదృశ్యం


సరోజా

**గాజులరామారం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి):** భర్త బయటకు వెళ్లి ఇంటికి వచ్చేసరికి ఇంట్లో భార్య కనిపించని సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌కు చెందిన ధర్మేంద్ర రాజు, సరోజా ధర్మేంద్ర(32) భార్యాభర్తలు. భర్త శనివారం పనిమీద బయటకు వెళ్లి సాయంత్రం వచ్చి చూడగా ఇంట్లో భార్య కనిపించలేదు. దీంతో తెలిసిన వారిని బంధువుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో అతడు పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం, కల్లు విక్రేతలపై కేసు నమోదు

**పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) :** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్లపోచంపల్లిలోని లక్ష్మీనగర్ కాలనీలోని రమేష్ కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి, అతడిని అదుపులోకి తీసుకొని 16 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేశారు.

### మరో కేసులో..

అక్రమంగా మద్యం, కల్లు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సుభాష్‌నగర్‌లోని సీఎంఆర్ స్కూల్ సమీపంలోని ఇంటిలో మండల సత్యనారాయణ అక్రమంగా కల్లు, మద్యం అమ్ముతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు ఇంటిపై దాడి చేసి 30 లీటర్ల కల్లు, 1.8 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశారు.

# గాజులరామారంలో యాక్షన్ ప్లాన్!

- కూల్చివేతలకు రంగం సిద్ధం
- కబ్జా చేసిన భూములను స్వాధీనం దిశగా.. అధికారులు కసరత్తు
- పూర్తయిన కబ్జాదారుల విచారణ


కబ్జా అవుతున్న ప్రభుత్వ భూమి

**గాజులరామారం, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి):** గాజులరామారంలో కబ్జాయైన ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం హైడ్రా కమిషనర్ రంగనాథ్ వరుస పర్యటనలతో కబ్జాదారుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు. ఈ మధ్య కాలంలో రెండు సార్లు ప్రభుత్వ సర్వేనంబర్ 11, 12, 13, 127, 307ల్లో కబ్జా అయిన భూములను హైడ్రా అధికారులు పరిశీలించారు. ఈ వ్యవహారంపై స్థానికులు పలు దఫాలుగా ప్రజావాణిలో ఫిర్యాదులు అందజేశారు. వెంటనే స్పందించిన హైడ్రా, అధికారులు కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులతో కలిసి కబ్జా అవుతున్న ప్రాంతాలను పరిశీలించారు. ప్రభుత్వ భూమి ఎంత మేర కబ్జా చేశారు.. వీటి విలువ ఎంత ఉంది. ఎవరి ఆధీనంలో ఉన్నది. రెవెన్యూ అధికారులను హైడ్రా కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఆపై రికార్డులను పరిశీలించి, నివేదిక తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రెవెన్యూ అధి కారులు కూడా గాజులరామారంలో ఉన్న ప్రభుత్వ భూముల కబ్జాలపై రికార్డులను పరిశీలించే పనిలో నిమగ్నమయ్యారు. త్వరలోనే నివేదిక హైడ్రా అధికారులకు అంద జేయడంతోనే యాక్షన్ ప్లాన్ మొదలు అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ప్రగతినగర్, మిథిలానగర్‌లో ఉన్న ప్రభుత్వ సర్వే నంబర్ 307లోని ఏపీఎస్ఎఫ్‌సీ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) భూముల కబ్జాలపై ఆరా తీశారు. ఆభూముల్లో ఎంత మంది కోర్టు ఆర్డర్ ఉందంటూ పాగా వేశారు? దీని వెనుక ఎవరెవరు ఉన్నారని అధికారులు తెలుసుకుంటున్నారు. ఏది ఏమైనా త్వరలోనే గాజులరామారం ప్రాంతంలో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను భారీ ఎత్తున కూల్చి వేతలు ఉంటాయని సంకేతాలు వినిపిస్తున్నాయి.

### కబ్జాదారులతో సమావేశమైన అధికారులు

హైడ్రా కమిషనర్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖాధికారులు గాజులరామారం ప్రాంతం పరిధిలో కబ్జాదారులను కార్యాలయానికి పిలిపించి, విచారించి పంపించారని తెలుస్తుంది. గతంలో ఈ కబ్జాదారులపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు కొంత మంది కబ్జాదారులపై రౌడీషీట్ తెరిచారు. ఈ కబ్జాదారులు గతంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఎంత మందికి విక్రయించారు అనే కోణంలోనూ విచారించినట్లు తెలుస్తుంది.

### సర్వే నంబర్ 325లో అక్రమ నిర్మాణాలు

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్**

గాజులరామారం ప్రభుత్వ సర్వేనంబరు 325లో పట్ట పగలే కబ్జాదారులు అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చి రెండు రోజులైనా గడవక ముందే.. కబ్జాలకు పాల్పడుతున్నారని, కొందరు ఇప్పటికే ఈ వ్యవహారాల్లో జైలుకు వెళ్లొచ్చినా జంకడం లేదన్నారు. అక్రమాల వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉందన్నారు. ఫిర్యాదులు అందినప్పుడే అధికారులు నామ్‌కేవాస్తేగా చర్యలు తీసుకొని వదిలి వేయడం వల్ల వారు మరింతగా రెచ్చి పోతున్నారన్నారు. ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# నిత్యం ఎదురు చూపులే.. పని దొరికితే పండుగే


పని కోసం ఎదురు చూస్తున్న అడ్డా కూలీలు

**పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి):** నగర శివారులో ఉపాధి కోసం వలస వచ్చిన అడ్డా కూలీల పరిస్థితి దయనీయంగా మారింది. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలకు పనులు లభించక ఇక్కట్లపాలవుతున్నారు. అంతే కాకుండా వారికి భద్రత లేకుండా పోయింది. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో పొట్ట కూటి కోసం వచ్చే వారికి పని లభించక, భద్రత లేక నరక యాతన పడుతున్నామని కొందరు వలస కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో మూడు అడ్డాలు ఉన్నాయి. దూలపల్లి జంక్షన్, కొంపల్లి కమాన్ ఏఎంఆర్ గార్డెన్ సమీపంలో అడ్డా కూలీలు ఎక్కువగా ఉంటారు. ఇందులో సగం మంది మహిళలు. ఉదయం 8 నుంచి అడ్డాల వద్దకు వచ్చి పనుల కోసం ఎదురు చూస్తుంటారు. నెలలో 15 రోజులు పని దొరకడమే కష్టంగా ఉందని, భారీ నిర్మాణదారులు ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువచ్చి పనులు చేయిస్తున్నారని, దీంతో వలస కూలీలకు కష్టంగా మారింది. ప్రతీరోజూ పనులు దొరికేలా ప్రభుత్వం చొరవ చూపాలని అడ్డా కూలీలు కోరుతున్నారు.

### ఎదురు చూస్తున్నాం

పొట్ట చేతపట్టుకొని పదేళ్ల క్రితం మహబూబానగర్ జిల్లా నుంచి నగర శివారు కొంపల్లికి వచ్చి ఇక్కడే ఉంటూ పనికి లభించినప్పుడు వెళుతున్నాం. రోజూ అడ్డా మీదకు వచ్చి పని కోసం ఎదురు చూస్తున్నాం. మాలాంటి వారికి ప్రభుత్వం పని దొరికేలా అవకాశం కల్పించాలి.

**- లక్ష్మణ్, కూలీ**

### వారంలో మూడు రోజులే పని

మాది కరీమ్‌నగర్ జిల్లా 20 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చాను. భవన నిర్మాణ కార్మికుడిగా పని దొరికినప్పుడల్లా వెళుతుంటాను. వారంలో మూడు రోజులు మాత్రమే పని దొరుకుతుంది. మిగతా రోజుల్లో పస్తులు ఉండాల్సిందే.

**- రామయ్య, కూలీ**


హరివర్ధన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న చింతల్ డివిజన్ కాంగ్రెస్ నేతలు

## శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిని గాజులరామారం సర్కిల్ పరిధిలోని చింతల్ డివిజన్‌కు చెందిన బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేయడంతో పాటు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## వార్షిక వేడుకలు

బౌరంపేటలోని జిల్లా పరిషత్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రామ మాజీ సర్పంచ్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి హాజరై ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు మెమెంటోలను అందజేశారు.

- దుండిగల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి)



# ఘనంగా ఆవిర్భావ వేడుకలు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలు, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో భారతీయ జనతాపార్టీ(బీజేపీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు బీజేపీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకుని, సంబురాలు జరుపుకున్నారు.


జెండావిష్కరణలో పార్టీ రాజేశ్వర్, కుమార్, ఒక్కంటి దయాకర్, ఏర్పుల శ్రీధర్, నటరాజ్


కొంపల్లిలో జెండాను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సతీష్‌సాగర్, జనార్ధన్‌రెడ్డి, శివాజీరాజ్